మెట్లబావి పనుల్లో వేగం పెంచాలి

మహేశ్వరంలో మెట్లబావి పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి20: మహేశ్వరం లో ఉన్న అతిపురాతనమై కోనేరు(మెట్ల బావి) అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి మంగళవారం పరిశీలించారు. గతంలో మెట్ల బావి పునరుద్ధరణకు రూ.90 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించి పూర్తి చేయాలన్నారు. పురాతన కట్టడాలను రేపటి తరాలకు చూపించ వలసిన అవసరం ఉందన్నారు. చరిత్ర గుర్తులను చెదిరిపో కుండా చూడాలన్న సంకల్పంతో మెట్లబావిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌లో రోడ్డును కబ్జా చేస్తున్నారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి పలువురు వినతి పత్రం అందజేశారు. 20 ఫీట్ల రోడ్డును కబ్జా చేయగా 6 ఫీట్లు మిగిలిందని ఎమ్మెల్యేకు వివ రించారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

చేసినా పట్టించు కోవడం లేదన్నారు. అలాంటి వారిపైన చర్యలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అసోసి యేషన్ అధ్యక్షుడు గిరిమోని సిద్ధప్ప, యాద గిరి రెడ్డి ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు

హనుమాన్ ఆలయాన్ని దర్శించుకుని స్వామి వారికి పూజలు చేస్తున్న హైకోర్టు జడ్జి ప్రియదర్శిని

చంపాపేట, ఫిబ్రవరి20 : కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని హైకోర్టు జడ్జి ఎంజీ ప్రియదర్శని మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు దగ్గరుండి జడ్జికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించి, మేళ వాయిద్యాలతో దైవదర్శ నానికి స్వాగతించారు. అనంతరం ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, కార్యనిర్వ హణాధికారి శ్రీనివాస శర్మ స్వామివారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదాలను జడ్జికి అంద జేసి వేద పండితులతో ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన ఎంపీడీవో

మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామ పంచాయతీలోని పలు అభివృద్ధి పనులతో పాటు డంపింగ్ యార్డు, శ్మశాన వాటిక, నర్సరీ, పల్లె ప్రకృతివనాన్ని ఎంపీడీవో సరిత మంగళవారం పరిశీలించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డుల్లో తడి పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని సూచించారు. -కందుకూరు. ఫిబ్రవరి 20

ప్రసన్నాంజనేయ దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం

చంపాపేట, ఫిబ్రవరి20: చంపాపేట డివి జన్ పరిధి కర్మన్‌ఘాట్ నిర్మల నగర్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ, శివ సీతా రామ చంద్రస్వాములోరి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండో రోజు మంగళవారం యాగశాల ప్రదక్షిణలు, మంతప పూజలు, జపములు, హోమాలు, ప్రదోష పూజా,తీర్థప్రసాద వినియోగ కార్య క్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. కార్యక్రమంలో నిర్మల నగర్ కాలనీ

హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

సంక్షేమ సంఘం, ఆలయ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

హజత్ మౌలా అబ్బాస్ వేడుకలు

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 20: హజ్రత్ మౌలా అబ్బాస్ అలీ దున్ మౌలా అలీ పహార్ నిమ్ బోరా సాబాన్ వార్షిక ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మౌలాలీ పహార్ హజ్రత్ అబ్బాస్ నినాదాలతో, పండితుల ప్రసంగాలతో ప్రతి ధ్వనించాయి. పవిత్ర వేడుకలను పురస్కరించుకుని మౌలానా సయ్యద్ హైదర్ అఫూ సాహెబ్ ఖిబ్లా సయ్యద్ యాకిల్ అలీని సన్మానించారు. అదే విధంగా మలక్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లాయక్ అలీని ఉత్సవ కమిటీ సన్మానించింది.

ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

ఆర్థిక సహాయం అందజేస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్, ఫిబ్రవరి 20: నిరుపేద కుటుంబాల్లో జరుగుతున్న వివాహాలకు, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఉప్పల ఫౌండేషన్ చేయూతనిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, చిత్తాపురం గ్రామానికి చెందిన మంద ఎల్లమ్మ, చంద్రయ్య దంపతుల కుమార్తె మౌనిక వివాహం ఇటీవల నిశ్చయమైంది. ఎల్లమ్మ, చంద్రయ్య దంపతుల ఆర్థిక పరిస్థి తిపై కొందరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త దృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి నాగోల్‌లోని తన క్యాంపు కార్యా లయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెండ్లి కూతురు మౌనికకు పుస్తె, మట్టెలు, చీర, గాజులను అందజే శారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్య కర్త నీరూ, ఐవీఎఫ్ ప్రతినిధులు రజిత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న రాజశేఖర్ శర్మ, బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు. ఫిబ్రవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం పురాతన దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. మండల పరిధి లోని పులిమామిడి పరిధిలో గల వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు ధర్మకర్త మొక రాల రాజశేఖర్ శర్మతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఆనే గౌని అంజయ్యగౌడ్ మంగళవారం సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పురా తన దేవాలయాలను అభివృద్ధి చేశారని, యాదగిరి గుట్ట దేవాలయంతో పాటు అనేక దేవాలయాలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్లెం సదానంద్‌గౌడ్, డైరెక్టర్ దేవీ లాల్ నాయక్ పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కందుకూరు. ఫిబ్రవరి 20 : రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ ళవారం కలిశారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సబావత్ క్రిష్ణనాయక్, కో ఆర్డినేటర్ ఎండీ అబ్జల్ భేగ్, సీనియర్ నాయకులు ఢీల్లి శ్రీధర్ ముదిరాజ్, పాండు రంగారెడ్డి, నారాయణ, మహేందర్‌రెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, తాండురు, పరిగి ఎమ్మె ల్యేలు మనోహర్‌రెడ్డి, రామ్‌మోహన్‌రెడ్డి, వికరాబాదు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీ తారెడ్డిలు కలిసి మండల అభివృద్ధికి సహక రించాలని, నిధులను కేటాయించాలని కోరారు.

ఫాంల్యాండ్ పేరుతో మోసం

కందుకూరు. ఫిబ్రవరి 20 : ఫాం ల్యాండ్ పేరుతో రియల్ వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని ఎంపీపీ మంద జ్యోతి పాండు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. రియల్ వ్యాపారులు ఫాం ల్యాండ్ పేరుతో వెంచర్లు చేసి గజాల చొప్పున ప్లాటు చేస్తున్నారని తెలి పారు. అంతే కాకుండా మట్టి వ్యాపారం జోరుగా సాగుతుందని, ప్రభుత్వ భూముల్లో మట్టిని తీసుకువెళ్లి దళారులు విక్రయిస్తున్నా రని వివరించారు. రియల్ వ్యాపారులతో పాటు మట్టి వ్యాపారం చేస్తున్న వారిని కఠి నంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

మంత్రి శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేస్తున్న ఎంపీపీ జ్యోతి పాండు

పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు

సైదాబాద్, ఫిబ్రవరి 20 : మార్చి 18 నుంచి నిర్వహించే పది వార్షిక పరీక్షల నిర్వ హణను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు పర్యవేక్ష ణలో సైదాబాద్, హిమాయత్‌నగర్, నాంపల్లి మండలాలకు చెందిన చీఫ్ సూపరింటెం డెంట్లు, డిపార్టుమెంట్ అధికారులకు అవగా హన సమావేశాన్ని మంగళవారం నిర్వహిం చారు. ముషీరాబాద్ జోన్ ఉప విద్యాశాఖ అధికారి చిరంజీవి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవా లని, పరీక్షలను సజావుగా నిర్వహించటానికి అవసరమైన చర్యలను, సిబ్బందిని నియమిం చుకోవాలన్నారు. పరీక్షల పర్యవేక్షణకు హాజ రయ్యే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టు మెంట్ ఆఫీసర్లు, కస్టోడియంట్ అధికారులు అవగాహన పెంచుకోవాలన్నారు. సైదాబాద్ జోన్ పరిధిలో 22 పరీక్ష కేంద్రాలు, హిమా యత్ నగర్ జోన్ పరిధిలో 26 కేంద్రాలు, నాంపల్లి మండల్ పరిధిలో 20 కేంద్రాల్లో వార్షిక పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్, హిమాయత్‌న గర్, అంబర్‌పేట మండల ఉప విద్యాశాఖ అధికారులు తిరునగరి రాధాకృష్ణ, విజయ లక్ష్మి, నిజాముద్దీన్, అంబర్‌పేట డిప్యూటీ ఐఓ ఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

పరీక్షలు చేస్తున్న వైద్యులు

కందుకూరు. ఫిబ్రవరి 20 :ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గంగాపురం చెన్నాకిషన్‌రెడ్డి తెలిపారు. తిమ్మాపూరు గ్రామంలో కందుకూరు లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో బుధవారం వెంకటరాజిరెడ్డి స్మారక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని తెలిపారు. కందుకూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ గవర్నర్ డాక్టరు మహేంద్రకుమార్‌రెడ్డి,రీజి యన్ చైర్మన్ సాదు ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, కార్యదర్శి కుంచకూరి వెంక టేశ్వర్లు గుప్త, కోశాధికారి రామన్‌బాబు, అంజయ్య,రాంరెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ ఆనంద్‌కు సన్మానం

బంజారా మహిళా సొసైటీ ఫౌండర్ డాక్టర్ ఆనంద్‌ను ఉమ్మడి రంగారెడ్డి ఆరుట్ల పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళ వారం ఘనంగా సన్మానించారు. ఆనంద్‌తో పాటు హరిప్రియ సంయుక్తంగా ఐదు సంవ త్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలను ఆదు కుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని టీచర్లు పేర్కొన్నారు. అనాథ ఆశ్రమాలతోపాటు గ్రేటర్ హైదరాబాద్, నల్గొండ జిల్లాల్లో అనేక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతని చ్చారని అభినందించారు.

అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని వినతి

సైదాబాద్ తసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

సైదాబాద్, ఫిబ్రవరి 20 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలో రౌద్రి సొసైటీ భూవివాదం న్యాయస్థానంలో కొనసాగుతుండగా, ఆ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయా లని కోరుతూ సీపీఐ నాయకులు మంగళ వారం సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ రౌద్రి సొసైటీ ప్రతినిధులు న్యాయస్థానంలో కేసు పెండింగ్‌లో ఉండగా అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, నిర్మాణాలను పరిశీలించి వాటిని తక్షణమే ఆపాలని కోరామని, నిర్మాణాలను పరిశీ లించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. సీపీఐ మహిళా నాయ కులు సక్రిబాయి, సీపీఐ మండల కార్యదర్శి షేక్ మహమూద్, అంజయ్య, వంశీ తదిత రులు ఉన్నారు.

నేడు వైజ్ఞానిక ప్రదర్శన

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 20: చాదర్‌ఘాట్ లోని ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ ప్రాథమిక పాఠ శాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వ హిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ నాచం సుధాకర్ తెలిపారు.

యాదయ్య త్యాగం మరువలేనిది



యాదయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

ఆర్కేపురం, ఫిబ్రవరి 20 : తెలంగాణ మలి దశ ఉద్యమంలో ప్రాణాలను ఫణంగా పెట్టి వీరోచితంగా పోరాడిన తెలంగాణ ఉద్యమకా రులను ప్రభుత్వం గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మంగళ వారం సిరిపురం యాదయ్య వర్ధంతిని ఫౌండే షన్ చైర్మన్ సిలువేరు వెంకట్‌గౌడ్, సెక్రటరీ వేణుగోపాల్‌నేత ఆధ్వర్యంలో కొత్తపేట చౌర స్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తీగల కృష్ణారెడ్డి హాజరై యాదయ్య విగ్రహానికి పూల మాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి నెలకు రూ.25వేల పెన్షన్ తోపాటు ప్రతి ఒక్కరికీ 250 గజాల ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజ కవర్గం టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ముద్దగొని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప సన్న, తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థా పక అధ్యక్షులు బేర బాలకిషన్, పల్లె వినయ్ కుమార్, ఉపేంద్ర యాదవ్, నల్లకి ధన్‌రాజ్ గౌడ్, సిద్ధూ, ముదిరాజ్, బెంగరబోయిన సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

యాదయ్యకు ఘన నివాళి

యాదయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం, ఫిబ్రవరి 20 : సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదని సామా జిక సేవా వేత్త చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపేట చౌరస్తాలో నిర్వహిం చిన సిరిపురం యాదయ్య వర్ధంతి కార్యక్రమా నికి ఉపేందర్‌రెడ్డి హాజరై యాదయ్య విగ్రహా నికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ఉద్యమ కారుల ఫలితంగానే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. సైదులు, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, నగేశ్, రఘు, రాజు, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మందిరం స్థలంలో ప్రహరీ కూల్చివేత

బడంగ్‌పేట, ఫిబ్రవరి20: తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సంత్ సేవలాల్ దేవాలయం నిర్మాణానికి లెనిన్ నగర్ సర్వే నంబర్ 119లో స్థలం కేటా యించారు. అప్పుడే ఆ స్థలంలో చుట్టూ ప్రహ రీని నిర్మించారు. ఇటీవల మహేశ్వరం నియో జక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆ స్థలంలోని ప్రహరీని కూల్చివే యాలని ఫిర్యాదు చేయడంతో మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారని బంజారా సంఘం నాయకులు తెలిపారు. కూల్చివేతలకు వచ్చిన అధికారులను బంజారా సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. కూల్చివేతలకు నిరసనగా బంజారా సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేశారు. పోలీసులు జోక్యం చేసు కొని ఆందోళన కారులకు నచ్చ చెప్పి ధర్నా విరమింప జేశారు. కొంత మందిని పోలీసులు అరెస్టు చేశారు.

సేవాలాల్ స్థలంలో ప్రహరీని కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా రామకృష్ణ

హయత్‌నగర్, ఫిబ్రవరి 20 : హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా రామకృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్ట ర్‌గా పనిచేశారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు మహేశ్వ రంకు బదిలీపై వెళ్లారు.

నకిలీ ఇంజక్షన్లు విక్రయిస్తున్న మహిళ పై కేసు

హయత్‌నగర్, ఫిబ్రవరి 20 : అధిక పాల దిగుబడికి గేదెల కోసం నకిలీ ఇంజక్షన్లు విక్ర యిస్తున్న ఓ మహిళపై కేసు చేసిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగ ళవారం జరిగింది. ఎస్ఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్, వీరభద్ర నగర్ కాలనీకి చెందిన కొండా శోభ గేదెల కోసం ఫీడ్(దాణ)ను విక్రయిస్తుంది. దాంతోపాటు గేదె అధికంగా పాలు ఇచ్చే ఆక్సిటోసిన్ ఇంజక్షన్లు రహస్యంగా విక్రయి స్తుంది. పక్కా సమాచారం మేరకు పోలీ సులు ఫీడ్ విక్రయ సెంటర్‌పై దాడులు నిర్వ హించగా నిర్వాహకురాలు శోభ వద్ద రెండు బాక్సుల్లో ఆక్సిటోసిన్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కనుల పండువగా సుదర్శన చక్రస్నానం

మలక్‌పేట, ఫిబ్రవరి 20: మూసారాంబాగ్ ఎస్‌బీఐ ఆఫీ సర్స్ కాలనీలో నాలుగు రోజు లుగా జరుగుతున్న శ్రీ పద్మా వతీ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళ వారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉద యం సామూహిక సుప్రభాత సేవతో ప్రారంభమైన ఉత్స వాల్లో, నాగదేవత వద్ద ఈశ్వరుడికి, సుబ్రమ ణ్యస్వామికి లఘున్యాస పూర్వక రుద్రాభి షేకం, పంచామృతాభిషేకాలు నిర్వహిం చారు. ఉదయం తొమ్మిదిగంటలకు సుదర్శన పౌండరీక మహాహోమం, మహా కుంభాభి షేకం, శిఖర స్నానం, అనంతరం ఆలయ ప్రధానాచార్యులు సుదర్శన చక్రస్నానం, అవ భృధోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి ఊంజల్ సేవతో బ్రహ్మోత్సవాలు ముగిసి నట్లు ఆలయకమిటీ చైర్మన్ పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ పూర్ణచందర్‌రావు, శారద దంపతులు, వీవీఎన్.హరీష్, వైస్ చైర్మన్ విశ్వేశ్వరరావు, కార్యదర్శి కుమార్ పురోహిత్, ఆలయ ప్రధా నార్చకులు జ్వాల నర్సింహ భక్తులు పెద్దసం ఖ్యలో పాల్గొన్నారు.

సుదర్శన చక్రస్నానం చేయిస్తున్న ఆలయ ప్రధానాచార్యులు

కబడ్డీ పోటీల్లో రంగారెడ్డి బాలికల జట్టు విజయకేతనం

కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన జట్టుతో జగదీశ్వర్ యాదవ్, రవి కుమార్

ఆర్కేపురం, ఫిబ్రవరి 20: అంతర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో రంగారెడ్డి జిల్లా బాలికల జట్టు విజయకేతనం ఎగరవే సింది. సూర్యాపేట, చింతలపాలెంలో నిర్వ హించిన 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీ లలో రంగారెడ్డి బాలికల జట్టు భద్రాద్రి కొత్త గూడెం జట్టు పై (48-18) విజయం సాధించి చాంపియన్స్‌గా నిలిచారు. విజయం సాధించిన జట్టును రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, సంయుక్త కార్యదర్శి రవి కుమార్, జిల్లా సంయుక్త కార్య దర్శి చంద్రమోహన్ అభినందించారు.

సమాజ సేవలో యువత ముందుండాలి

సమాజ సేవలో యువత ముందుండా లని అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక అన్నారు. సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన శాంతమ్మ అనారోగ్యం కారణంగా కాలు కుళ్ళిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వృద్ధురాలిని మంగళవారం సన్నీ కుమార్ హాస్పిటల్‌లో చేర్చించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా సన్నీ కుమార్ మాట్లా డుతూ పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలు, నిరు పేదలకు దుప్పట్లు అందజేస్తున్నామన్నారు. -ఆర్కేపురం, ఫిబ్రవరి 20